


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 12 అక్టోబరు 2025 పేజీలు 8





- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నప్రైవేట్ పాఠశాలలు
- కొందరు విద్యాశాఖ అధికారుల అండదండలు
- చర్య తీసుకోవడానికి జంకుతున్న విద్యాశాఖ అధికారులు

# నిబంధనలేవి..?

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ అనుమతి గాని రిజిస్ట్రేషన్ లేకుండా కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యాశాఖ అధికారులు హెచ్చరించిన వారిమాటలను లెక్కపెట్టకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. కొన్ని యాజమాన్యాలు మాత్రం జిల్లా విద్యాశాఖ, ఏంఈఓల అండదండలతో ఇష్టానుసారంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని మర్లులో ఓ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. సెల్లార్ మరియు మొదటి అంతస్తులో ఫంక్షన్ హాల్ నిర్వహిస్తుండగా రెండవ మూడవ అంతస్తులో క్లాసులు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో 5 పాఠశాలలు ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా చోద్యం చూస్తున్న విద్యాశాఖ ఏది ఏమైనా ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పాఠశాల నిర్వహిస్తే బాగుంటుంది నిబంధనలు తుంగలోపడేసి మాకు అధికారుల అండదండలు ఉన్నాయి, స్థానిక రాజకీయనాయకుల అండదండలు మెండుగా ఉన్నాయని నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మేలుకొని అనుమతులు లేని పాఠశాలలపై చర్య తీసుకోవాలి.





●గుర్తింపులేని పాఠశాలలపై కఠిన చర్యలు తప్పవు.. ఇప్పటికే ఒకసారి అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలకు షోకాజ్ నోటీసులిచ్చాం. డిఈఓ దృష్టికి తీసికెళ్లి విద్యాశాఖ పరమైన చర్య తీసుకుంటాం విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలను పాఠశాలలో చేర్పించే ముందు ఆలోచించి ప్రభుత్వ అనుమతి ఉన్న పాఠశాలలోనే అడ్మిషన్ చెయ్యాలి.

**– ఏంఈఓ (అర్బన్) లక్ష్మణ్ సింగ్ వివరణ**


మిగతా 2లో


# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు గద్వాల జిల్లా ఎంపిక

- ఢిల్లీలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం
- అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్




**గద్వాల ప్రతినిధి సూర్య న్యూస్:** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన ద్వారా అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవడంతో శనివారం ఢిల్లీలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేల సారవంతతను బట్టి రైతులు విభిన్న పంటలు వేసేలా ప్రోత్సహించడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పాదకత పెంచడం, అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయ శాఖతోపాటు మత్స్య, పశుసంవర్ధక, ఉద్యానవన, నీటిపారుదల, బ్యాంకింగ్, తదితర 11 శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని జిల్లాలో ముందుకు తీసుకు పోవడం జరుగుతుందన్నారు. పీఎండిడికేయూ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, గోదాముల నిర్మాణానికి సైతం అవకాశం ఉందన్నారు. గోదాములు నిర్మించడానికి నాబార్డ్ ద్వారా 50% సబ్సిడీ రుణాలు వస్తున్నందున గ్రామ, మండల స్థాయిలో కూడా ఔత్సాహికులు గోదాములు నిర్మించుకునేలా సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసే విషయంలో బ్యాంకర్లు ముందుండాలని, వ్యవసాయ రంగంలో జిల్లా ప్రగతి సాధించేందుకు దోహదపడాలని కోరారు. రైతులు సాయిల్ హెల్త్ కార్డును తీసుకొని


మిగతా 2లో


# రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వం ధ్యేయం

- అందుకే ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన
- పాలమూరు ఎంపి. డీ.కె. అరుణ
- ప్రణాళిక రూపొందిస్తాం కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నదని అందుకే వెనుకబడిన జిల్లాలను ఎంపిక చేసి శనివారం ప్రధాని నరేంద్రమోడీ ప్రారంబించారని అన్నారు. ఈ పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ.కె. అరుణ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరు కాగా, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ పీఎం ధన్-ధాన్య కృషియోజన పథకంఎంతో గొప్పకార్యక్రమంఅని, దేశంలోని 100 జిల్లాలను ఎంచుకోగా అందులో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలుగు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మూడుజిల్లాలు నాగర్‌కర్నూల్, గద్వాల, నారాయణపేట ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. ఈ ప్రాంత రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో ప్రవేశ పెట్టిన ఈ పథకం ఆరేళ్ల పాటు కొనసాగుతుందని, ఈ పథకం కింద ప్రతి ఏటా రూ. 960 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆమెతెలిపారు. జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడం ద్వారా బడ్జెట్ విడుదల అవుతుందన్నారు. వ్యవసాయ రంగం తక్కువ ఉత్పాదకత, తగినంత హామీ లేని నీటిపారుదల, పరిమిత రుణ లభ్యత మరియు పంటకోత తర్వాత మౌలిక సదుపాయాలు లేకపోవడం వంటిఅనేకసవాళ్లను ఎదుర్కొంటోందని, వ్యవసాయ సామర్థ్యం సమృద్ధిగా ఉన్నప్పటికీ, ఉత్పాదకత, ఆర్థికాభివృద్ధి పరంగా వెనుకబడిన అనేక జిల్లాల్లో ఈ సవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయని



అన్నారు. ఈ అంతరాలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తించి, భారత ప్రభుత్వం 2025 కేంద్ర బడ్జెట్‌లో పి ఎం ధన్ ధాన్య కృషి యోజన కింద 100 ఆకాంక్షాత్మక వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించిందని అన్నారు. అందులో భాగంగానే నారాయణ పేట జిల్లాను ఆ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఆమె చెప్పారు. ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం విజయంతో ప్రేరణ పొందిన ప్రభుత్వం, రాష్ట్రాల భాగస్వామ్యంతో, ప్రస్తుత పథకాలు,ప్రత్యేక చర్యలను కలిపి 'ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన'ను చేపడుతుందన్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి, ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలు,విభాగాలలో ఉన్న పథకాలను ఉపయోగించు కుంటుందని అన్నారు. వ్యవసాయం రైతు సంక్షేమ శాఖ చొరవను విజయవం తంగా అమలు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంద న్నారు. గ్రామీణాభివృద్ధి, సహకారం, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, ఐసిఏఆర్,, నీతి ఆయోగ్, నాబార్డ్, రాష్ట్రాలు, యూటీలు వంటి అనుబంధ మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సన్నిహిత సహకారంతో


మిగతా 2లో

## నిబంధనలేవి..?

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని ప్రైవేట్ పాఠశాలల సంఘాలు గతంలో పలుమార్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది. ప్రైవేట్ యాజమాన్యాలనుండి భారీగా ముడుపులు పుచ్చుకున్నట్లు కూడా పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాల సంఘం అనుమతులు లేని పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారికి మరియు ఏంఈఓలకు పిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం కేసు కూడా వేశారని సమాచారం. గతంలో నిర్వహించిన పాఠశాలల గుర్తింపు పత్రం పొంది ఇతర ప్రదేశాలలో పాఠశాల నిర్వహించాలంటే విద్యా శాఖతో తప్పనిసరిగా షిఫ్టింగ్ అనుమతి పొంది ఉండాలి. పాఠశాల షిఫ్టింగ్ అనుమతి లేకపోయినా యథేచ్ఛగా, ఇష్టానుసారంగా తరగతులు ఎలా నిర్వహిస్తారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న అనుమతులు లేని పాఠశాలలపై విద్యాశాఖ అధికారులకు ఎందుకింత ప్రేమ. విద్యార్థులకు నష్టం వాటిల్లేలోపే ప్రభుత్వ అధికారులు విద్యాశాఖ అధికారులు చర్యకు పూనుకుంటే మంచిదని పలువురి అభిప్రాయం.

## సుగురు బీటెక్ విద్యార్థి జయలక్ష్మి కి ఆర్థిక సాయం



**పెబ్బేర్, సూర్యన్యూస్:** పెబ్బేరు మండలం సూగురు గ్రామానికి చెందిన. జయలక్ష్మి తండ్రి (లేట్) పురుషోత్తం తల్లి పుష్ప. తండ్రి గత కొంత కాలం క్రితం అనారోగ్యంతో మరణించడం వలన తల్లి దినసరి కూలిగా పనిచేసి కూతురును. చదివిస్తుంది..శ్రీదేవి ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ హైదరాబాద్ లో థర్డ్ ఇయర్ సిఎస్సి కాలేజీ ఫీజు బ్యాలెన్స్. 35000 రూపాయలు. కట్టాలి ఇంట్లో పరిస్థితి బాగాలేక డబ్బులు కట్టే పరిస్థితి లేదు కాలేజీ వాళ్లేమో ఫీజు కడితేనే కాలేజీకి రమ్మంటున్నారు. అమ్మాయి జయలక్ష్మి తన కాలేజీ ఫీజ్ కోసం సోషల్ రెస్పాన్సిబిలిటీ టీమ్‌ను సంప్రదిం చడంతొ టీం సభ్యులు సుగురు గ్రామానికి చేరుకొని. 45,000.రూపాయలు విద్యార్థి జయలక్ష్మి తల్లిపుష్పకి చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంజయ్, నగేష్, మురళి, బెంజావేను, ఉదయ్ కిరణ్,అశోక్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వం ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తుందని ఎంపీ తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఒక ప్రత్యేక జాయిన్ డైరెక్టర్‌ను నియమించిందని, వ్యవసాయ రంగంలోని వివిధ రకాల 36 అంశాల కు సంబంధించి ఒక్కో అంశంపై ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి కేంద్రానికి పంపించడం జరుగుతుందని అన్నారు. కేంద్రం నియమించిన జాయింట్ డైరెక్టర్ వాటిని పర్యవేక్షిస్తారని ఆమె తెలిపారు. జిల్లాలో వ్యవసాయ ఉత్పత్తుల రైతు సంఘాలను ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీ రుణాలు వస్తాయన్నారు.ఇంతటి గొప్ప పథకంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఈ పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఎంపీ సూచించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం కింద మన నారాయణ పేట ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి నాంది అన్నారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం కావడానికి, ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలలో ఉన్న పథకాలను ఉపయోగించు కుంటుందన్నారు. 2018 - 19 నుంచి ఆస్పిరేషన్ బ్లాక్ కొనసాగుతోందని, 2021 లో మన జిల్లాలోని నర్వ మండలం ఆ బ్లాక్ కింద ఎంపిక అయిందని, నీతి అయోగ్ ద్వారా రూ.2 కోట్ల నిధులు వచ్చాయని ఆమె తెలిపారు. ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం లోని వంద ఆస్పిరేషన్ లలో వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ కు సంబంధించి 29 పథకాలు ఉంటాయన్నారు. వాటిలో వ్యవసాయ పరిశోధన మరియు విద్య విభాగం, మత్స్య శాఖ,పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ, సహకార మంత్రిత్వ శాఖ,జలవనరులు, నదీఅభివృద్ధి, గంగా పునరుజ్జీవన శాఖ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పథకాలు ఉంటాయని ఆమె తెలిపారు. పీఎంధన్-ధాన్య కృషియోజన పథకాన్ని శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని, జిల్లాలో ఈ పథకానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తామని, పథకం జిల్లాలో లాంచ్ అయిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, మాజీ ఎంపిటిసి ఆర్ .ప్రభాకర్ ,బీజేపీ ముఖ్య నేతలు నాగురావు నామాజీ, రతంగ్ పాండ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రధాన కారదర్శులు తిరుపతి, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, సిద్ధి వెంకట్ రాములు, బిజెపి నగర,మండల పార్టీ అధ్యక్షకార్యదర్శులు, బిజెపివివిధ మోర్చాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 14 కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్స్ బాల ,బాలికలకు తేదీ 14 న మరియు అండర్ 17 బాల బాలికలకు కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్ 15 న డిఎస్ఏ స్టేడియం గ్రౌండ్స్ మహబూబ్నగర్ లో నిర్వహిస్తామని జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ డా శారదా భాయి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాల ,బాలికలు స్కూల్ బోనఫైడ్ ,ఆధార్ కార్డు జిరాక్స్ తో ఉదయం తొమ్మిది గంటలకు స్టేడియం గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలన్నారు.పూర్తి సమాచారం కోసం ఫోన్ నెంబర్ కి 9866811816 సంప్రదించవచ్చు.

## గోశాలకు గోవుల తరలింపు



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు స్వామి వారికి కానుకల రూపేనా కోడెదూడలను సమర్పించడం ఆనవాయితీ, భక్తులు సమర్పించిన కోడెదూడలను హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామంలోనీ శ్రీలక్ష్మి గోశాలకు 4 గోవులను తరలించడం జరిగిందని ఆలయ పాలక మండలి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి. ఈవో మదనేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి కమలాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈరోజు ధర్మాపూర్ గ్రామానికి నీటిసరఫరా నిలిపివేత

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ ధర్మపూర్ గ్రామం రోడ్డు ప్రక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి వలన ఈ రోజు మంచి నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమిషనర్ టి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తులు చేయించి 13న మద్యాహ్నం నుండి నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని తెలిపారు.

## నేడు ధన్వాడ మండలము నందు పిరమిడ్ ధ్యానము

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని మణిపురం తాండ దగ్గర్లో యన్ యన్ నాయుడు అండ్ సన్స్‌ఫామ్ హౌస్ దగ్గర ఉదయము 9 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు జగద్గురు బ్రహ్మర్షి పితామహా పత్రీజీ ఏర్పాటు చేసినటువంటి పిరమిడ్ ధ్యానము డాక్టర్ రామకృష్ణ జ్ఞాన ప్రబోధ కుడిచే ధ్యానక్లాసులు జరుగును. మధ్యాహ్నం ధ్యాన ప్రసాదం ఉంటుంది కావున అధిక సంఖ్యలో ధ్యానపరులు రావాల్సిందిగా నిర్వాహకులు శ్రీనివాస్ నాయుడు, కెంచే హరినాథ్, శైలజ, కెంచే రేణుక, సంద ఆంజనేయులు, నీలి బాలరాజ్, సంద రాజశేఖర్ తదితరులు తెలిపారు.

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు గద్వాల జిల్లా ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

వాటికి అనుగుణంగా ఎలాంటి పంటలు వేయాలో వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. ఒకే పంటపై దృష్టి సారించకుండా విభిన్న పంటలు సాగు చేస్తున్నప్పుడు ఉత్పాదకత పెరిగి ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లాలో జూరాల, నెట్టెంపాడు, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా మరికొన్ని ప్యాకేజీ పనులు త్వరలోనే పూర్తి చేసి అదనంగా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రైతులకు ఈ ఏడాది రూ.500 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రుణాల విషయంలోనూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లాలో 50 ఎకరాల్లో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి 20 నుంచి 30 మంది రైతులను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది మిగతా రైతులకు స్ఫూర్తినివ్వాలని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకోసారి పథకం అమలు తీరుపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి దేశంలోనే జోగులాంబ గద్వాల జిల్లా మంచి ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇన్చార్జి డిఏఓ జగ్గు నాయక్, ఏడీఏ సంగీతలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొర్రం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత: ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై - సురేష్



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మొరం మట్టి తరలిస్తున్న టిప్పర్ ను ఎమ్నోన్ పల్లి గ్రామ శివారులో ధన్వాడ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా టిప్పర్ డ్రైవర్ నరేందర్ తండ్రి నరసింహులు, షేర్నా పల్లి, నారాయణపేట. బోడపల్లి అంజనేయులు తండ్రి నరసప్ప, బిజ్వార్, అనే వ్యక్తులు మంత్రోని పల్లి నుండి ఎమ్నోన్ పల్లి గ్రామం కి అక్రమంగా తరలిస్తుంటే పట్టుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ధన్వాడ ఇన్చార్జ్ ఎస్సై సురేష్ తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల పూజలు



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ సిబ్బంది భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరఫున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. భాగవత సప్తాహం..గద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు భాగవత సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రముఖ ప్రవచనకర్త రాయచూరు బజ్జి జయతీర్థ చారి ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం భాగవత, పురాణ ప్రవచనాలను భక్తులకు వినిపిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్లాలని దైవభక్తి పెద్దలయెడ గౌరవం ఉన్నప్పుడే వారి జీవనం సార్థకం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు ధీరేంద్ర దాస్ మధుసూదనాచారి రమేష్ రవి పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు బాబురావు వెంకోబారావు కైలాసరావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా, సామాజిక సేవలలో డాక్టరేట్ బిరుదు పొందిన ఊట్కూర్‌కు చెందిన శెట్టి రమేశ్



**ఊట్కూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రానికి చెందిన నివృత్తి ప్రధానోపాధ్యాయులు శెట్టి రమేశ్ విద్యా రంగం మరియు సామాజిక సేవల రంగంలో విశేష కృషి చేసినందుకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ, పుదుచ్చేరి నుండి విద్యా మరియు సామాజిక సేవలలో డాక్టరేట్ బిరుదు అందుకున్నారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ అనేది అమెరికా ఫెడరల్ ప్రభుత్వం (డెలావేర్ రాష్ట్రం) కింద స్థాపించబడిన, అలాగే భారత ప్రభుత్వ నీతి ఆయోగ్‌లో నమోదు చేయబడిన స్వతంత్ర, అకడమిక్ కేతర, అంతర్జాతీయ ఆన్‌లైన్ విశ్వవిద్యాలయం. శెట్టి రమేశ్ విద్యా అభివృద్ధి, యువతలో విలువల బోధన, సామాజిక సేవా కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి వంటి రంగాలలో నిరంతరంగా సేవలందిస్తూ విశేష గుర్తింపు పొందారు. ఆయన కృషిని గుర్తిస్తూ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఈ డాక్టరేట్ బిరుదుతో సత్కరించింది.

## విద్య శాఖను వ్యతిరేకిస్తున్న- మరికల్ ప్రైవేట్ పాఠశాల యజమానులుఏబీవీపీ మరికల్ శాఖ



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు సొంతంగా నిర్ణయాలు తీసుకుని నడిపిస్తున్నారని అధికారం నిర్ణయాలు చట్టం మీ సొంతము కాదు.పాఠశాలకు సెలవులు ఎక్కువగా ఉన్నవి అని సమయపాలన పాటించకుండా మరికల్ ప్రైవేట్ పాఠశాలలు నడిపిస్తున్న యజమానులు అని తెలిపారు. చట్టానికి వ్యతిరేకంగా పాఠశాలలో నడపడం నేరమంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు ప్రైవేట్ పాఠశాలలకు పరిశీలనకు వెళ్ళగా మాపైన లేని పోనీ నిందలు మోపుతున్న ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు. ఈరోజు మరికల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఇటువంటి పై అధికారుల నిర్ణయం లేకుండా, సొంతంగా నిర్ణయాలు తీసుకొని పాఠశాలలో నడుపుతూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు, అక్రమంగా పాఠశాలలో నడిపితే దీనిపైన కఠిన చర్యలు తీసుకుంటాం కాబట్టి చట్టం ప్రకారమే ప్రైవేట్ పాఠశాలల్లో నడపాలని మరికల్ మండలం ఏబీవీపీ నాయకుల సూరీటీ.బన్నీ కోరారు.

## ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**అడ్డాకుల, సూర్య న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఓటు చోరీ విధానానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం అడ్డాకుల మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల అధ్యక్షుడు శ్రీహరి, విజయమోహన్ రెడ్డి, షఫీ అహ్మద్ ,దశరథ్ రెడ్డి, వేగనాథ్, శేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, హన్మంతు, రాములు, రమేష్ ,జగదీష్, ప్రేమ్, దేవూజీ, రామన్న, రమేష్, రాములు పాల్గొన్నారు.

## ఇ- అన్నదాత క్యాంటీన్ పై అవగాహన కార్యక్రమం




**లింగాల, సూర్యన్యూస్:** సేవ్ ఎర్త్ మిషన్ అధ్వర్యంలో ఇ- అన్నదాత సహకారంతో ఇ అన్నదాత క్యాంటీన్లో నిత్యవసర సరుకులు, గ్రోసరీ ఐటమ్స్, 50%సబ్సి డీతో ఇవ్వనున్నట్లు జిల్లా కో ఆర్డినేటర్ ఫెర్రీ రాయ్, మండల ఇంచార్జి సుధాకర్ గౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన లింగాలలో ఇ- అన్నదాత క్యాంటీన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇ - అన్నదాత క్యాంటీన్ లో రైతులందరికీ వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు అందించనున్నట్లు తెలిపారు. వడ్డీ లేకుండా ముద్రలోన్స్ మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. లింగాలలో ప్రారంభించబోయే ఇ-అన్నదాత క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల, అచ్చంపేట ఇ - అన్నదాత క్యాంటీన్ ఏజెంటు కళ్యాణ్, అమ్రాబాద్, లింగాల, బల్మూర్, ఉప్పునుంతల, మండలాల ఇంచార్జి శ్రీకాంత్, నాగరాజు, ప్రభాకర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కు కృషి చేస్తున్నట్లు మాజీ సర్పంచ్,మాజీ ఎంపిటిసి చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు లేక దొంగతనాలు, ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల సామాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం ఉంటుందని కాబట్టి దృష్టిలో ఉంచుకొని తన సొంత డబ్బులు ఏడు లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు పవన్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీసీ కెమెరాలు ఉండడంవల్ల గ్రామంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని గ్రామస్తులు అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నిజాముద్దీన్,ప్రశాంత్, జహంగీర్, యూసుఫ్, కావాలి మల్లేష్, సుధాకర్, హుస్సేన్,మహేష్, కొండల్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## బీసీల రిజర్వేషన్లను అడ్డుకున్న బీజేపీకి వచ్చే స్థానిక ఎన్నికల్లో బొంద పెడదాం : పబ్బతి అజయ్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** బీసీల హక్కులను తొక్కిపెట్టిన బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని యపట్ల గ్రామ డిప్యూటీ సర్పంచ్ పబ్బతి అజయ్ అన్నారు. 76 ఏళ్లుగా ఎస్సీలు, బీసీలు అగ్రవర్ణాల కళ్ల కింద నలిగిపోతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను గుర్తించి, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. అజయ్ తెలిపారు ఆ హామీ మేరకు ప్రభుత్వం జీఓ జారీ చేసి, అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. గవర్నర్ ఆమోదం ఇవ్వాల్సిన దశలో బీజేపీ నేతలు మౌనం వహించడం బీసీలను మోసం చేయటమేనని ఆయన విమర్శించారు. మా బీసీ హక్కులపై బురద చల్లే బీజేపీ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే ముందుగా గవర్నర్ గారిచే సంతకం చేయించి చూపాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## అయ్యపు రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్మీ అగ్ని వీర్ విద్యార్థులకు టీ షర్ట్స్ షాట్స్ అందజేత



**పెద్దమందడి సూర్యన్యూస్:** అయ్యపురెడ్డి మెమోరియల్ ఫౌండేషన్-పెద్దమందడివారి ఆధ్వర్యంలో వనపర్తి లో ఆర్మీ అగ్నివీర్ రన్నింగ్ కు సిద్ధం అవుతున్న 38 మందికి టీషర్ట్ మరియు షార్ట్ లు వనపర్తి రూరల్ ఎస్ఐ జలంధర్ రెడ్డిచేతుల మీద అందచేయడం జరిగింది. వనపర్తి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులో దేశ చేసే అవకాశం మీకు వచ్చింది దృఢ సంకల్పం తో కష్టపడి దేశ సేవలో భాగస్వామ్యం కావడంతో పాటు సమాజంలో కూడా గౌరవం ఉండే ఉద్యోగానికి ఎంపిక కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఉచితంగా శిక్షణ ఇస్తున్న గబ్బర్ సింగ్‌ని అభినందించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు హెచ్ఎం, మన్యం పిడి,రాఘవేంద్ర కానిస్టేబుల్, కోచ్ గబ్బర్ సింగ్, మధు యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ మరియు మాజీ ఆర్మీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీలు రాజకీయంగా ఎదగాలి

### - మహబూబ్ అలీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు



**అచ్చంపేట సూర్యన్యూస్:** ముస్లిం మైనారిటీలు రాజకీయంగా ఎదగాలని మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఐఎన్‌టియుసి అచ్చంపేట తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో సర్పంచులుగా ఎంపిటిసిలుగా, జెడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా, అవకాశం ఉన్నచోట కచ్చితంగా ముస్లిం మైనారిటీలు పోటీచేసి రాజకీయంగా ముందడుగులో ఉండాలని, జిల్లాలో పోటీచేసే ముస్లిం నాయకులు జిల్లాలో ఉండే నాయకులను సంప్రదించాలని తాలూకాలో ఉండే ముస్లిం నాయకులు తాలూకా నాయకులను సంప్రదించాలని, మండలాల్లో ఉండే ముస్లిం నాయకులు మండల కాంగ్రెస్ నాయకులను సంప్రదించాలని, గ్రామాల్లో ఉండే ముస్లిం నాయకులు గ్రామ పెద్దలను, కాంగ్రెస్ పార్టీ అధినాయకులను సంప్రదించి పోటీలో ఉండాలని, రిజర్వేషన్ ప్రకారంగా చూసుకొని పోటీలో ఉండాలని సూచించారు. రాజకీయంగా ముస్లిం మైనార్టీలు నిరుపేద ముస్లింలను ఆదుకునే దిశగా అడుగులు వేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని కాబట్టి ఇట్టి సంక్షేమ పథకాలు అట్టడుగున ఉన్న ముస్లిం మైనారిటీలను ఆదుకునే విధంగా ముందు ఉండాలని అందుకేనే రాజకీయంగా ఎదగాలి కాబట్టి ప్రతి ఒక్కరు సర్పంచులుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిలుగా ఎంపీపీలుగా అవకాశం ఉన్నచోట వినియోగించుకోవాలని కోరారు. రాజకీయంగా గుర్తింపు రావాలి అంటే ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే అవకాశం పెద్ద ఎత్తున ఉంది కాబట్టి దయచేసి అర్థం చేసుకుని కాంగ్రెస్ పెద్దలను సంప్రదించి ఎన్నికల్లో అవకాశం ఉన్నచోట వదులుకోకూడదు అని తెలియజేశారు.

## మోసం చేయడమే నైజం...చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ : బిఆర్ఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బిసిల కు 42శాతం రిజర్వేషన్లు కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందనీ ఆపార్టీకి మోసం చేయడమే అలవాటు తప్పా చిత్తశుద్ధి లేదని నారాయణపేట పట్టణ,మండలబిఆర్ఎస్ అద్యక్షులు విజయ్ సాగర్,వేపూరు రాములు విమర్శించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసిల పై కపట ప్రేమ వలకబోస్తు 42శాతం బిసి రిజర్వేషన్ల పేరుతో బిసిలను మోసం చేసిందని అన్నారు. బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి చిత్తశుద్ధి లేదని జి ఓ 9 నీ కోర్టు కొట్టి వేయడంతో మరోసారి మోసం బయట పడిందని అన్నారు. నిజంగా బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే పకడ్బందీగా ప్రకటించాలసి ఉందన్నారు.. అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్ కు పంపిన బిల్లుపై గడువు ముగియకుండా గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూడకుండా 42 శాతం బిసి రిజర్వేషన్లను ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించా రు. అంతేకాకుండా కులగణన వివరాలు కోర్టులో ప్రవేశ పెట్టకపోవడం మోసమెనని అన్నారు. ఎలాగో ఎవరైనా కోర్టుకు వెళతారు జి ఓ ను కోర్టు కొట్టివేస్తే నెపాన్ని ఇతరులపై నెట్టాలనే కాంగ్రెస్ కుట్ర స్పష్టంగా కనిపిస్తుంద న్నారు. సి ఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మోసాలతో పదవిని కాపాడుకుంటు న్నారు అని విమర్శిం చారు. బిసిల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. బిజెపి 42 శాతం రిజర్వే షన్లకు బి ఆర్ ఎస్ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని అన్నారు. కేవలం కోర్టు కొట్టి వేయడంతో కాంగ్రెస్ బండారం బయట పడడంతో నెపాన్ని బిజెపి,బి ఆర్ ఎస్ ల పై నెడుతున్నారు అని మండిపడ్డారు. హామీలు విధ్మరించి బిసి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించారు. ప్రజలు కాంగ్రెస్ కుటిల రాజకీయా లను తిప్పికొట్టే బుద్ధి చెప్పాలని కోరారు.

# పులిమామిడి-బిజ్వార్-అవుసలోనిపల్లి రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిలకు మోక్షమెప్పుడో?

### - ప్రతి వర్షాకాలంలో మూడు గ్రామాల ప్రజలకు కష్టాలు







**ఊట్కూర్ సూర్యన్యూస్:** వర్షాకాలం రాగానే ఊట్కూర్ మండల పరిధిలోని పులిమామిడి, బిజ్వార్, అవుసలోనిపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మూడు గ్రామాల మధ్య రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిలు లేకపోవడంతో ప్రతి సారి వర్షాల సమయంలో రాకపోకలు పూర్తిగా అస్తవ్యస్తం అవుతున్నాయని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాల వలన పులిమామిడి చెరువు కట్ట మలుపు దగ్గరతో పాటు బిజ్వార్%-%అవుసలోనిపల్లి మధ్య వాగుల్లో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన తెలిపారు. ఎప్పుడో నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జిలు పూర్తిగా ధ్వంసమై, వాటిపై నీరు ప్రవహించడం వల్ల రహదారి గుంతలమయమై ప్రమాదకరంగా మారిందన్నారు. ఈ మార్గం ద్వారా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు మాత్రమే కాకుండా మగ్ధంపూర్, ఊట్కూర్, పెద్ద జట్రం, పాతపల్లి, ధన్వాడ గ్రామాల ప్రజలు కూడా ప్రయాణిస్తున్నారని, ప్రయాణం ఇప్పుడు ప్రాణపణంగా మారిందని మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : వి రజిని



**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి జిల్లాలోని షెడ్యూల్ ట్రైబ్స్ వసతి గృహంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని బాలికలతో సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలు, బొమ్మలు గీయడం, ఉపన్యాసాలు ఇవ్వడం మరియు నృత్య ప్రదర్శనల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు మరియు పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, వసతిగృహ నిర్వాహకురాలు పద్మజ మరియు పారా లీగల్ వాలంటీర్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I K.PRAMEELA RANI D/O K. HANMI REDDY Govt Teacher Residence H. NO:1-10-5/27/2, Shashab gutta Mahabubnagar have Changed my name to KONDA PRAMEELA REDDY vide affidavit Dt:10/10/2025, sworn before notary S.SAJJAD AHMED advocate.

## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి, సూర్య న్యూస్:** పట్టణంలోని 9వ వార్డు రాగిపాలు ప్రక్క కాలనీలో సంవత్సరాలుగా కొనసాగుతున్న మౌలిక వసతుల లేని తాపత్రయానికి పరిష్కారం దొరికింది. కాలనీ ఏర్పడినప్పటి నుండి రోడ్డు, డ్రైనేజీ లేక వర్షాకాలంలో మురుగు నీరు ఇళ్ల మధ్య నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దగ్గరకు వెళ్లి గత ఆగస్టులో వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజీ, సీసీ రోడ్, మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు, ఇచ్చిన హామీ ప్రకారం పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. కాంట్రాక్టర్ ఎర్పులరవి ఆధ్వర్యంలో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అడ్డాకుల రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**అడ్డాకుల, సూర్య న్యూస్:** జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధు సూదన్ నాయక్ శని వార అడ్డాకుల లక్ష్మీ నరసింహ రైస్ మిల్లు లను తనిఖీ చేశారు. జరిగింది. ఖరీఫ్ 2024-25 మరియు %జవీ=% పెం డింగ్ రైస్ మిల్లులు 24 గంటలు నడిపించి అనుకున్న సమయానికి డెలివరీ చేయాలని రైస్ మిల్స్ యాజమాన్యాని ఆదేశించారు. అలాగే ఖరీఫ్ 2024-25 కు సంబందించి మన జిల్లా 92% డెలివరీ చేయడం జరిగింది మిగిలిన 8% పూర్తి చేయాలని రైస్ మిలర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే జిల్లాలో గల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లను పెండింగ్ ఎక్కువ గల రైస్ మిల్లు లను ప్రతిరోజు సందర్శించిడెలివరీఅయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలందరికీ ఇండ్లు : మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేరుస్తున్నట్లు గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం సల్కర్ పేట్ గ్రామంలో 10మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, బసప్ప,మొగులయ్య, రాములు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన కార్యక్రమంలో నర్వ రైతులు



**నర్వ సూర్య న్యూస్:** ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన ను 2025-26 నుండి ఆరు సంవత్సరాల కాలానికి ఆమోదించింది.ఈ పథకం ద్వారా100 వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ పథకం నీతి ఆయోగ్ 'ఆకాంక్ష జిల్లాల' కార్యక్రమం నుంచి ప్రేరణ పొందింది, అయితే ఇది ప్రత్యేకంగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై దృష్టి సారిస్తుంది.కేంద్ర మంత్రివర్గం శనివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమానికి నర్వ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు బి రాజారెడ్డి తో పాటు పలువురు రైతులు హాజరయ్యారు.

## బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన దివాకర్ గౌడ్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కుండే గణేష్ ను హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో శనివారం బిజెపి యువ నాయకుడు బొల్లం దివాకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యువనాయకులతో కలిసి పెద్ద ఎత్తున విద్యార్థి, నిరుద్యోగ యువత తరుపున పోరాడాలని అధ్యక్షులు గణేష్ పిలుపునిచ్చినట్లు దివాకర్ గౌడ్ తెలిపారు.

# పేటలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

- ఆకట్టుకున్న పథ సంచలన్
- అడుగడుగునా పూలు చల్లి అఖండ స్వాగతం
- సమర సత నిర్మాణమే సంఘలక్ష్యం
- సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం ఆర్ఎస్ఎస్ శతాబ్దిఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పూర్తిగణవేష్తో వేలాది మంది కార్యకర్తలు పతసంచలన్ (శోభాయాత్ర): పళ్ళ హనుమాన్ మందిరం నుంచి శ్రీగార్డెన్ వరకు నిర్వహించారు.శోభా యాత్రలో సంఘ కార్యకర్తలపై మహిళలు, స్నేహ మిత్ర మండలి సభ్యులు ,వివిధ సంఘాల కార్యార్తలు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ గార్డెన్ లో జరిగిన సభలో ప్రధాన వక్త సంస్కార భారతి ప్రాంత సహకార దర్శి చక్రవర్తి వేణుగోపాల్ మార్గ దర్శనం చేస్తూ దేశంలో సమరసత భావన నెలకొల్పడమే సంఘం ప్రధాన లక్ష్యం అన్నారు.వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరలక్ష్మి సరోదే, నగర సంఘ చాలక్ డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి తో పాటు స్వయం సేవకులు పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం....స్నేహ మిత్ర మండలి... బలరామ రైతు సంఘం....ఘన స్వాగతం...రాష్ట్రీయ స్వయంసేవక సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథ సంచలన్ పాల్గొన్న స్వయం సేవకులకు నారాయణపేట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మెయిన్ చౌక్ వద్ద అలాగే భారతీయ కిసాన్సంగ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ చౌరస్తాలో పూలతో స్వాగతం పలికారు. అలాగే పలువురు స్వచ్ఛంద, ధార్మిక సంస్థలు స్వయం సేవకులకు పూలతో స్వాగతం పలికారు.

## కాంగ్రెస్ సర్కార్ మోసం బట్టబయలు

- బిజెపి జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు





**కృష్ణ సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మోసం చేసిందన్ని ,గురువారం హై కోర్టు స్టే తో రేవంత్ రెడ్డి డ్రామాలు బట్టబయలైందన్ని బిజెపి జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. శనివా రం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల తరహాలోనే రిజర్వేషన్లకు డ్రామాకు తెరలేపిందని ఆవేదన వ్య క్తం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు, విధానాలు చట్టం వల్లనే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా పోయిందని విమర్శించారు. కామా రెడ్డి బిసీడిక్లరేషన్ను కాలరాసి సీఎం రేవంత్ రెడ్డి బీసీలను దారుణంగా మో సం చేశారని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్రపతి వద్ద బిల్లు పెండిం గ్లో ఉండగానే ఆర్డినెన్స్ పేరుతో అంగామ చేసి చివరకు న్యాయ స్థానాల్లో నిలబడని జీఓ9 విడుదలచేసి ప్రజలను మభ్య పెట్టిం దన్నారు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం పరిమితి నిర్దేశిం చిన్నపటికి కాంగ్రెస్ సర్కార్కు రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకపోవడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ఇలా బీసీ రిజర్వేషన్లంటు వెనుకబడిన వర్గాలను వెన్నుపోటు పొడిచిందని జరగబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ సర్కార్ కు ఓటుతో తగ్గిన బుద్ధి చెబుతారని వారు పేర్కొన్నారు.

# గురుకుల ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయాలని ఎంపీకి వినతి

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులలో అవరోహణ క్రమంలో ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వలన ఖాళీలుగా మిగిలిన 1800 ఉద్యోగాలను హైకోర్టు తీర్పును పాటించి తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేయుటకు తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని గురుకుల వ్రాతపరీక్షలో మెరిట్ పొంది సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు హెచ్.నర్సింహా,శివరాజ్,రాకేష్, అలీం పాషా, సుహాన్ రాజ్ తదితరులు ఎంపీ డికె అరుణకు వినతి పత్రం తో పాటు హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ కాపీని అందచేశారు. కోర్టు తదుపరి మెరిట్ అభ్యర్థులతో ఖాళీలుభర్తీ చేయాలని తీర్పు ఇచ్చి 20 రోజులు అయిన గురుకుల అధికారు కానీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కానీ స్పందించడం లేదు అని వారికి తెలిపారు.ఒకే సమయంలో బహుళ పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చినప్పుడు అభ్యర్థులు ఒకటికంటే ఎక్కువ పోస్టులకు ఎంపికవుతారు కావున అప్పుడు ఇతర పోస్టులు ఖాళీలుగా మిగలకుండా వెంటనే మెరిట్ లిస్ట్ డౌన్ వర్డ్స్ ద్వారానింపాలిఅని సుప్రీంకోర్ట్కూడా గతంలో చెప్పిందని విన్నవించారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు అని అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ సర్పంచ్ ప్రశాంత్ నాయక్



**చారకొండ, సూర్య న్యూస్ :** మండలంలోని అగ్రహా రంతండా తాజా మాజీ సర్పంచ్ ప్రశాంత్ నాయక్ శనివారం హైదారబాద్ లో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని సిరసనగండ్ల గ్రామ పంచాయతీలోని ఆయోధ్యనగర్ ఏకశిల (గుట్ట) పై రెండవ అపరభద్రాద్రిగా వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించాలని ఆదేవిధంగా ఆలయ భూములు సాగుచేస్తున్న రైతులకు హక్కులు కల్పించి పట్టాపాసు పుస్తకాలు జారి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఈసందర్భంగా మాజీ సర్పంచ్ ప్రశాంత్ నాయక్ తెలిపారు.

## గురుకులలో ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది గర్ల్ చైల్డ్ కార్యక్రమం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** విజన్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కేంద్రంలోని గురుకులతోపాటు కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని గణంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కో ఆర్డినేటర్ రవికుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలుకు వ్యతిరేకంగా అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జనవరి 26 నాటికి నారాయణపేట జిల్లాను బాల్య వివాహ రహితం చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు విజన్ సంస్థ తో పాటు జస్ట్ రైట్స్ ఫర్చిల్డ్రన్స్ల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం భారతదేశంలో 450 జిల్లాలో పనిచేస్తున్న 250కి పైగా ఎన్ జి ఓ లు ప్రభుత్వ, పోలీస్ మరియు ఇతరుల మద్దతుతో గత రెండేళ్లలో దాదాపు 4 లక్షల బాల్య వివాహాలు నిరోధించడంలో సహాయపడిందన్నారు అలాగే గ్రామాలలో పట్టణాలలో బాల్య వివాహాలు నిర్వహించొద్దని పూజారులు పాస్టర్ మరియు ఇతరులకు సూచనలు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ స్టాఫ్ అశోక్ రమేష్ శైలజ స్వప్న మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్న బిజెపి, బిఆర్ఎస్
- బీసీ రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఎందుకు ఇవ్వడం లేదు
- గతంలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చిందే కాంగ్రెస్
- అట్టడుగు వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండ
- మాజీమంత్రి చిత్తరంజన్ దాస్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** దేశవ్యాప్తంగా బీసీలకు కుల గణన ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సంకల్పం మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు కట్టుబడి ఉందని, కోర్టు స్టే విధించడం దురదృష్టకరమని మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపితే బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఎందుకు మద్దతు తెలుపలేదో ప్రజలకు చెప్పాలని ఆయన ప్రశ్నించారు, బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే బిసి రిజర్వేషన్ జీవో నెంబర్9 అమలుపై బిజెపి, బీఆర్ఎస్ నాయకులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు, బీసీలపై కపట ప్రేమ చూపిస్తూ ఓట్ల కోసం రాజకీయం చేయడం సరికాదని మాజీ మంత్రి మండిపడ్డారు, అట్టడుగు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని గుర్తు చేశారు, దేశంలో ఇందిరా గాంధీ పేద ప్రజలకు చేసిన సేవలను ఇప్పటికీ ప్రజలు మరువలేనివన్నారు, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చిందని, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 10 శాతం రిజర్వేషన్ తీసివేసి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ 10 శాతం బిజెపి ఇవ్వడం బీసీలను మోసం చేశారని ఆయన పేర్కొన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు చేసిందేమీ లేదని దోచుకుని దాచుకోవడమేనని ఆయన ఎద్దేవా చేశారు, కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడ్డారని బట్టబయలు చేయడం ప్రజలందరికీ తెలుసు అన్నారు, బిజెపి నాయకులు గల్లీలో రాజకీయం చేయడం కాదని ఢిల్లీలో బిసి ప్రధాని మోడీ తో బిల్లు పాస్ చేసి ఏసుకురావాలని సూచించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ ఏ ఒక్క మంత్రి, ఎంపీలు గాని బిసి రిజర్వేషన్ అమలుపై మాట్లాడకపోవడం విడ్డూరమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్ పై కట్టుబడి ఉందని, బిజెపి, బీఆర్ఎస్ కట్టుబడి ఉండాలని బీసీ రిజర్వేషన్ అమలుకు సహకరించాలని మాజీమంత్రి చిత్తరంజన్ దాస్ కోరారు, కోర్టులు స్టే విధించిన కేంద్ర ప్రభుత్వం అనుకుంటే క్షణాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలవుతుందని ఆయన పేర్కొన్నారు, బిజెపి బిఆర్ఎస్ నాయకులు బీసీ రిజర్వేషన్ పై రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు, రానున్న కాలంలో బీసీ ఉద్యమం రాక తప్పదన్నారు, బీసీలను కాలరాస్తున్న పార్టీలకు తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అంజయ్య, యుగంధర్ గౌడ్, లక్ష్మయ్య గౌడ్, సత్యం తదితరులు ఉన్నారు.

# పెన్షనర్స్ బెనిఫిట్స్ వెంటనే నగదు రూపంలో చెల్లించాలి

- విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ సూర్య న్యూస్ :** పెన్షనర్స్ బెనిఫిట్స్ ను వెంటనే నగదు రూపంలో చెల్లించాలని విశ్రాంత పిఈటి బి.గోపాలం అన్నారు. మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి. గోపాలం అధ్యక్షతన శనివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు బి. గోపాలం మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి రిటైర్మెంట్ అయినా పెన్షనర్స్‌కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే నగదు రూపంలో చెల్లించాలని, రిటైర్డ్ అయిన పెన్షనర్స్ చాలా అప్పులు చేసి ,వడ్డీ చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రభుత్వము వెంటనే గ్రహించి వారికి రావలసిన బెనిఫిట్స్ చెల్లించాలని, అలాగే ఐదు డిఏలను,కొత్త పిఆర్సీ పి దీపావళి కానుకగా వెంటనే నగదు రూపములో చెల్లించాలని, రిటైర్డ్ అయినా ఎంప్లాయిస్‌కు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందించాలని,, పెన్షనర్స్ దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ తర్వాత చెల్లించకుండా ప్రభుత్వము చాలా ఇబ్బందుల పాలు చేస్తుందని, ఇది చాలా సహించరాన్ని అన్యాయమని బి.గోపాలం తెలిపారు. అలాగే నూతనంగా ఎన్నుకోబడిన మహిళ ప్రతినిధులను అరుణ, సుజాత, విద్యావతి, నర్వ పెన్షన్ సంఘం అధ్యక్షుడిగా బి. సంజన, ప్రధాన కార్యదర్శిగా నారాయణరెడ్డి, కోశాధికారిగా ఎస్ ఎస్ రాములు, ఉపాధ్యక్షులుగా ప్రసన్న కుమారిని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శిసూర్య ప్రకాష్, సిద్ది లింగయ్య, తులసప్ప, నారాయణరెడ్డి, దేవేంద్రప్ప, సురేందర్, రాములు, తిప్పన్న, జగదీష్, మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, అశోక్, సత్యనారాయణ ,దేవేంద్రప్ప, అరుణ ,నర్సయ్య, సుజాత నర్సమ్మ ,100 మంది సభ్యులు పాల్గొన్నారు.

# బాలికలతోనే ప్రపంచానికి భవిష్యత్తు : కళావతమ్మ



**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** బాలికలతోనే ప్రపంచ భవిష్యత్తు ముడిపడి ఉందని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ అన్నారు. శనివారం వనపర్తి ఆఫీస్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) భారతజాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య నేతలు బాలికలకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అంటూ నినాదాలు చేశారు. కళావతమ్మ మాట్లాడుతూ ఈనాటి బాలికే రేపటి మహిళా అన్నారు. ఆకాశం, భూమిలో సగభాగంగా మహిళలు ఉన్నారన్నారు. వారి అభివృద్ధి లేకుండా ప్రపంచానికి మనుగడ లేదన్నారు. ఆడపిల్లలను కడుపులోనే చంపేస్తున్నారని ఈ పరిస్థితి మారాలన్నారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలన్నారు. సమాజంలో చిన్న చూపు పోవాలన్నారు. మగ పిల్లలతో సమానంగా అంతకంటే ఎక్కువగా ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు. కుటుంబాన్ని చక్కదిద్దటంలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. బాలికలను ఆరోగ్యవంతులుగా ఆదర్శంగా పెంచాలన్నారు. బాలికలు లేకుంటే సృష్టిలేదని, మానవజాతి అంతరిస్తుందన్నారు. బాలికలను సంరక్షించి ప్రపంచ మనుగడను కాపాడాలి అన్నారు. పట్టణ కన్వీనర్ జయమ్మ, జ్యోతి సుప్రియ రూప సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ, రమణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# దామరగిద్ద ఏఓపై ఎంపికి పిర్యాదు చేసిన మండల రైతులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** దామరగిద్ద మండల వ్యవసాయ అధికారి పై మండల బిజెపి పార్టీ తో పాటు రైతులు జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో పాలమూరు ఎంపి అరుణమ్మ కు పిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా కందులు పంపిణి కోసం పెద్ద మొత్తంలో కందులు కూడా మండలానికి రావడం జరిగింది ఇట్టి కందులు చాలా మందికి ఇవ్వకుండా కొంత మందికి ఇచి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు కూడా బలంగా ఉన్నాయి కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ పెద్ద మొత్తంలో రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణి చేయమని పంపిస్తే కొంతమందికే అందించి అధికారులు చేతులెత్తేశారు నిజమైన అర్హులైన రైతులకు ఇవ్వకుండా కొంత మందికే ఇచ్చి బ్లాక్ మార్కెట్ తరలించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఈ విషయమై మండల రైతులు శనివారం జజాపూర్ రైతు వేదికలో ఎంపికి పిర్యాదు చేశారు తక్షణమే ఏ ఒ పై చర్యలు తీసుకోవాలని మండల రైతులు బీజేపీ నాయకులు కోరారు.

## పీఎం కృషిధన్ ధాన్య యోజన పథకంను ప్రతి రైతు ఉపయోగించుకోవాలి

- బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**ఐజ సూర్య న్యూస్ :** శనివారం నాడు ఫాక్ట్, ఇఫ్కో అర్గిఎఫ్, ఐపిఎల్ మరియు క్రిబ్కో కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన కృషి ధన్ ధాన్య యోజన పథకం ప్రారంభం కార్యక్రమం కు హాజరైన రామచంద్రారెడ్డి మాట్లాడుతూదేశంలో 100 జిల్లాలు, మనరాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లా, నారాయణ పేట, నాగర్ కర్నూల్, జనగాంలో ఈ పథకం అమలు అవుతుంది అని ఈ పథకం ముఖ్య ఉద్దేశం రైతు యొక్క తలసరి ఆదాయాన్ని పెంపొందించాలని ప్రధాని మోదీజీ ప్రతిష్టాత్మకంగా తీసుకురావడం జరిగినది దీనిలో భాగంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నాగర్ కర్నూల్ జోగులాంబ గద్వాల జిల్లా ఎంపిక చేయడం జరిగిందని ఈ ఎంపికకు కృషి చేసినటువంటి పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ రైతుల తరపున ధన్యవాదములు తెలుపుతున్నామని వారు అన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా 260 కోట్లు కేటాయించడం జరిగిందని ఈ పథకంలో రైతులకు రుణ పరిమితి పెంపు యాంత్రికరణకు పండ్ల తోటలను విరివిగా పోషించడం , డీప్, స్ప్రింక్లర్స్, కోల్డ్స్టోరేజ్, మొదలైన పథకాల నుంచి రైతులకు ఆదాయాలు పెంచి ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని వారు అన్నారు. కావున రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం పరుచుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, వీరయ్య ఆచారి, రాజశేఖర్, రఘు, భీముడు, నర్సింహా కంపెనీ వారు రైతులు పాలుగోన్నారు.

## నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతాం

- బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలే...!
- యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్

**బాలానగర్, సూర్య :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసేందుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సదుద్దేశంతో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఉన్న బీ బీఆర్ఎస్ పార్టీ బిజెపితో కుమ్మక్కై డ్రామాలు చేస్తున్నాయని, ఇదిఏ మాత్రం మంచి పద్ధతి కాదని, రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని యువజన కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గం ఉపాధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దృఢసంకల్పంతో ముందుకు వెళ్తుంటే భారతీయ జనతాపార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలు అడుగ డుగునా అడ్డుతగులుతూ ఎన్నికలు జరగకుండా చూస్తున్నాయని ? ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని సుప్రీమ్ కోర్టు, హైకోర్టులో పోరాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ చిన్న ఆటంకాన్ని చూసి బీసీ సమాజం అధైర్య పడాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఈసందర్భంగా ప్రవీణ్‌యాదవ్‌ధీమావ్యక్తం 56చేశారు.

## రేషన్ షాప్‌ను తనిఖీ చేసిన తహసిల్దార్ కె ఎల్లన్న



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని నెల్లికొండి గ్రామంలో శనివారం మండల తహసిల్దార్ కె ఎల్లన్న రేషన్ షాప్ ను ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు సందర్భంగా తహసిల్దార్ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు రేషన్ బియ్యం సరుకులు వినియోగదారులకు సక్రమంగా అందించే విధంగా చూడాలని ఆయన రేషన్ డీలర్ సూచించారు ఒకవేళ రేషన్ బియ్యం ను అమ్మిన వినియోగదారుల దగ్గర కొనుగోలు చేసిన రేషన్ షాప్ డీలర్ ను సస్పెండు చేస్తామని తహసిల్దార్ హెచ్చరించారు.

## భౌతిక కాయానికి నివాళులర్పించిన రేషన్ డీలర్లు

**నాగర్ కర్నూల్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కుమ్మెర గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పల్లె చంద్రమౌళి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రేషన్ డీలర్లు వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలోని తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి, గ్రామ నాయకులు బంధువులు మధ్య కన్నీటివీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కోటయ్య, మోహన్ రెడ్డి, మల్లేశ్వర్, బాలస్వామి ఉన్నారు.

## స్మశాన వాటికకురహదారి మరమ్మతులు చేయాలి



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల కేంద్రంలో స్మశాన రహదారిని వెంటనే మరమ్మతు చేసి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు, గత కొన్నేళ్లుగా మండల కాంప్లెక్స్ కార్యాలయం నుంచి వాగుమీదుగా స్మశాన వాటికకు వెళ్లే రహదారి కంప చెట్లుతో నిండిపోయి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది, వాగులో గూనలు ( సిమెంటు పైపులు) అమర్చి వేసిన రహదారి వరదలతో కొట్టుకుపోయింది, ఈ నేపథ్యంలో చనిపోయిన వ్యక్తుల మృతదేహాలను కనీసంగా కిలోమీటర్ నర దూరం అదనంగా మోసుకు వెళ్లడం తీవ్ర కష్టతరంగా మారిందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, మండల కాంప్లెక్స్ నుంచి కేవలం 15 నిమిషాల్లో స్మశాన వాటికకు చేరాల్సిన బాధితులు అదనపు దూరంతో గంటసేపు సమయం తీసుకుంటుందని, ఎంతో ప్రయాస కరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తక్కువ దూరంతో అడ్డదారిగా ఉన్న రహదారిని మరమ్మతులు చేపట్టి స్మశాన వాటికకు రాకపోకలు చేయడానికి వీలుగా రహదారిని మరమ్మతులు చేయాలని కోరుతున్నారు, ఈ రహదారి మరమ్మత్తుతో స్మశాన వాటికకు వెళ్లడానికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్తున్నారు, గ్రామ పంచాయతీ అధికారులు ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని స్మశాన వాటిక రహదారిని పునరుద్ధరించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు..



**ఉండవెల్లి సూర్య న్యూస్** : విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా నిత్యం విద్యుత్ సరఫరా కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈలు పరశురాముడు అఖిల్ తెలిపారు. శనివారం ఏ బూడిదిపాడు నుంచి లింగన్నవాయి వరకు 33 కెవి లైను 44వ జాతీయ రహదారి సమీపం నుంచి మైనార్టీ గురుకుల బాలికల లైన్ వరకు తీగలకు అడ్డంగా ఉన్న తగలబడిన చెట్లను జెసిబి సహాయంతో తొలగించేందుకు చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గాలివానలకు చెట్లు తీగలకు తగలడం వలన కరెంటు సమస్య ఏర్పడుతుందని వారు తెలిపారు. ఎత్తుగా పెరిగిన చెట్లను కొమ్మలను తొలగించి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. వినియోగదారులందరూ పొలం గట్లపై ఉన్న రైతులందరూ ఇట్టి పనులకు సహకరించాలని వారి కోరారు. ఆయా పరిధిలోని లైన్మెన్ లో సహాయం ద్వారా ఎక్కడ సమస్య ఉన్నదో సమస్య తొలగించేందుకు ప్రణాళిక బద్ధంగా పనులు నడుస్తున్నాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్తు శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మోటికి చార్జీలు ఇవ్వండి.. : పేద విద్యార్థులు ఉండే సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెల నెలకు వచ్చే కాస్మోర్టుగా చార్జీలు జూన్ నుంచి అక్టోబర్ వరకు. 2024 .25 సంవత్సరంలోనే ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ నెలలో కూడా కాస్మోడి చార్జీలు రాలేదని ప్రభుత్వం ఉన్నదా అధికారులు స్పందించి వెంటనే కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉండవెల్లి మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్లోనూ సుమారు 120 మంది విద్యార్థులు ఉన్నారు. గత సంవత్సరమని మూడు నెలలు. ప్రస్తుతం ఐదు నెలలు కాస్మోటీ చార్జీలో రానందున తల్లిదండ్రులు చేతిన

## పేట మార్కెట్ యార్డులో ఆధునిక పరికరాలను ప్రారంభించిన చైర్మన్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీలో రైతుల శ్రేయసు కొరకు కొత్త కొనుగోలు చేసినటువంటి ఆటోమేటిక్ వడ్ల,గ్రైన్ శుభ్రం పరిచే యంత్రాన్ని శనివారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్. శివ రెడ్డి వైస్ ఛైర్మన్ కొనసగేరీ హన్మంతు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాహెర్ హుసైన్, జి. వెంకటయ్య, రాజారెడ్డి, చిన్న నర్సప్ప, కె. శివ కుమార్, వ్యాపార సంఘం ప్రెసిడెంట్ సంగు మంగల్గి, వ్యాపారస్తులు, హమాలీలు మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి మాట్లాడుతు ఆటోమేటిక్ వడ్ల,గ్రైన్ శుభ్రం పరిచే యంత్రము సింగల్ ఫేజ్ కరెంట్ ద్వారా పని చేస్తుందని తెలిపారు. మెషిన్ కి ఉన్న పైప్ ను ధాన్యం కుప్పలో ఉంచుతే ఎలాంటి హమాలీ లు అవసరము లేకుండా ఆటోమేటిక్ గా ధన్యమును మెషిన్ తీసికొని జల్లడ, హై స్పీడ్ ఫ్యాన్ ద్వారా శుభ్రపర్చి తాళ్ళు, మట్టి పెడ్డలు, దుమ్ము ఇతర వ్యర్థాలు శుభ్రపర్చి ధాన్యాని నేరుగా సంచులో ట్రాక్టర్ ట్రాలీ లో నింపుతుందన్నారు. ఈ విధానం రైతులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకిస్తున్న బిజెపిని గద్దెదించాలి.

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు.



కల్వకుర్తి సూర్య న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు వ్యతిరేకంగా ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో మహబూబ్ నగర్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు 9జీవోతోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడం, ఎన్నికల ప్రక్రియ నిలిచిపోవడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోరే శక్తులు, ప్రజాస్వామికవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదని విమర్శించారు. శాసనసభలో అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్‌కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయని తెలిపారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలనీ, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటున్నదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నిం టినీ కాలరాస్తున్నదని విమర్శించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని తెలిపారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లే ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిరదని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీకి పుట్టగతులు లేకుండా చేస్తేనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్, శ్రీనివాస్, బి ఆంజనేయులు, సి, ఆంజనేయులు, సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాలస్వామి, శంకర్ నాయక్, శివవర్మ, సిపిఎం జిల్లా నాయకులు నాగపూర్ మధు, రాములు, తదితరులు ఉన్నారు.

## ఆడపిల్లలపై వివక్షత లేని సమాజానికై కృషి చేయాలి. ఎస్సై వెంకటేష్ గౌడ్



**లింగాల, సూర్య న్యూస్:** ఇంటికి దీపం సమాజానికి వెలుగు ఆడపిల్లని, ఆడపిల్లలపై వివక్షత లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్సై వెంకటేష్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పోలీస్ శాఖ, కోనేరు సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో లింగాలలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దామని విద్యార్థినీలు నినాదాలు ఇస్తూ ప్రధాన రహదారుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులూ వారు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి చర్చించి తగిన చర్యలు తీసుకోవడానికి వీలుగా ప్రతి యేట ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటూన్నట్లు వెల్లడించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు నేటి సమాజానికి పట్టిపీడిస్తున్న జాడ్యాలను వాటిని రూపుమాపాలని అన్నారు. బాలికలతోనే భవిత సాధ్యమని అన్నారు. బాలికలకు సాధికారత కల్పించడం ద్వారా సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్య,సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. సురక్షితమైన వాతావరణంలో ఆడపిల్ల స్వేచ్ఛగా, హాయిగా ఎదిగే అవకాశాలు కల్పిస్తూ సమానత్వ సాధనకు చేయూతనివ్వాలన్నారు. అమ్మాయిలపై ఎలాంటి హింస, వివక్ష వేధింపులు లేని సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. వెనకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని అందుకే చదువుకోవాలన్నారు. విద్యా తోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అన్నారు. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును ఆడపిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ శారద, యాక్సిస్ టు జస్టిస్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, మహిళ కానిస్టేబుళ్లు మంజుల, జ్యోతి, లీలా బాయ్, యాక్సెస్ టు జస్టిస్ ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్ ,కల్పన, కానిస్టేబుల్ షేక్ కుద్దూస్, శివశంకర్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతూ ప్రతినెల 1వ తారీఖు నాడు వేతనాలు ఇవ్వాలని వినతి




**ధన్వాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల ముందు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్క్ దగ్గర జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అప్పటి తెలంగాణ పిసిసి అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నెలలోపు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ నాయకులను పిలిచి పర్మనెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కార రూపం దాల్చలేదు కనుక ఇప్పటికైనా ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేస్తురు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటి తారీకు నాడు వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న జిల్లా ప్రభుత్వ సెక్టోరియల్ అధికారుల, జిల్లా సమగ్ర శిక్ష సిబ్బంది, మండలంలోని ఎంఆర్సి లో పనిచేస్తున్న సిబ్బంది,మరియు పాఠశాలలలో పనిచేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకు నేటి వరకు వేతనాలు రాలేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు .ఇప్పటికైనా వేతనాలు చెల్లించి ప్రతినెల 1వ తారీఖు నాడు వేతనాలు చెల్లించాలని కోరడమైనది. తెలంగాణలోని సమగ్ర శిక్ష లో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత లేక మరణించిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడడం జరిగింది. ప్రమాదానికి గురైన ఉద్యోగులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులు ఆర్థిక సమస్యలలో కొట్టుమిట్టాడుతున్నారు కనుక ?50,00,000/- ఎక్స్ గ్రేషియా మరియు ?50,00,000/-బీమా సౌకర్యం హెల్త్ కార్డులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కి కోరడమైనది. ఈ కార్యక్రమంలో నీరటి రాఘవేందర్ నాయుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, కుమ్మరి వెంకట్రాములు సమగ్ర శిక్ష జిల్లా నాయకులు, ఎండి సలీం సమగ్ర శిక్ష జిల్లా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి మండల సీపీఎం పార్టీ

**దామరగిద్ద సూర్య న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని గ్రామ శివారులో గల రైతుల పొలాలను సిపిఎం బృందం పరిశీలించి ,ఇటీవల కాలంలో పత్తి పంట వైరస్ సోకి నష్టపోవడం వల్ల ఆశించిన పంట రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందే పరిస్థితిలో లేదని రైతులు సిపిఎం బృంద%శీ% దృష్టికి తీసుకువచ్చారు. ఎకరానికి 20నుండి 25వెయ్యిల రూపాయలు పెట్టుబడి అయినప్పటికీ పంట పూతకాత దశలో అధిక వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి ఆశించిన పంట చేతికి రావడం కష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలు పడడం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో



పత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులను కూడగట్టి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ నాయకులు నరసింహ ,కనకప్ప ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి..



**వెల్దండ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అల్లం తోట బావి తాండాకు చెందిన. ఇస్లావత్ జైపాల్. రైతు ఆవు. తన వ్యవసాయ పొలంలో గడ్డిమేస్తుండగా. ట్రాన్స్ఫార్మర్. వద్ద విద్యుత్ వైర్ కింద పడి ఉండడంతో. ప్రమాదవశాత్తు ఆవు విద్యుత్ షాక్ తలగడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆవు విలువ సుమారు లక్ష. 30000 రూపాయలు ఉంటుందని రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని. ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచ లేనందువలన ఆవు మృతి మృతి చెందిందని. అధికారులు చొరవ చూపి ఆవుకు నష్టపరిహారం చెల్లించాలని రైతు కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే సోదరుడు జి భాస్కర్ రెడ్డి



**చిన్నచింతకుంట. సూర్య న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్నపూర్ గ్రామంలో గొల్ల కొండన్న మృతి చెందడం తో శనివారం దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సోదరుడు జి భాస్కర్ రెడ్డి మృతుని ఇంటి దగ్గరకు వెళ్లి భౌతిక దేహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఆర్థిక సహాయం ను అందచేశారు ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యాంలో పడి ఇద్దరు సోదరుల మృతి





**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని బలీద్ పల్లి సమీపంలో ఉన్న చెక్ డ్యాం దగ్గర శనివారం ఇద్దరు సోదరులు అదుపు తప్పి చెక్ డ్యాం లో పడి మృతి చెందిన విషాద సంఘటన నెలకొన్నది. హైదరాబాదులో నివాసం ఉంటున్న మంద సుధాకర్( 30), సాయి (18) తల్లి సంవత్సరికం ఉండడంతో బలీద్ పల్లికి చేరుకొని సంవత్సరిక కార్యక్రమాలను పూర్తి చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి పూలు, ఇతర పూజా వ్యర్థ పదార్థాలను వాగులో కలపడానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అందరూ చూస్తుండగానే చెక్ డాం పైనుండి ఇద్దరు అదుపుతప్పి ఉధృతంగా పారుతున్న లోతు గల వాగులో పడిపోయారు. చూస్తుండగానే జరిగిన హఠత్ పరిణామానికి కుటుంబ సభ్యులు ఆహాకారాలు చేస్తూ ఉండిపోయారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్ట్ మాస్టరంకు తరలించారు. గ్రామంలో ఇద్దరు యువకులు అకాల మరణం చెందడంతో విషాదం నెలకొన్నది. సుధాకర్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాయికి ఇంకా పెళ్లి కాలేదు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ. సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తిమినోపల్లి గ్రామానికి చెందిన. గుమ్మకొండ చైతన్య. డెంగ్యూ జ్వరంతో. హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. శనివారం విషయం తెలుసుకున్న. బి ఆర్ ఎస్ యువ నాయకులు. గండికోట రాజు. పరామర్శించి. 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట. శ్రీను. తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట, సూర్య :** మండల పరిధిలోని బుద్దారం గ్రామానికి చెందిన వడ్డే దాసర్ల శంకర్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం కింద ఎస్ శ్రావణ్ కుమార్ 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు దాసర్ల శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రావణ్ కుమార్ కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన నలుగురు ఆడపిల్లలు భార్యను ఓదార్చి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని ధైర్యంఇచ్చారు.

## రాజోలి మండల కేంద్రములో ఇసుకాసురుల ఇష్టారాజ్యం



**రాజోలి సూర్య న్యూస్:** మండల కేంద్రమైన రాజోలిలో రాత్రివేళల్లో టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా, ఇసుక నిల్వలు విస్తృతంగా జరుగుతున్నాయి. తుంగభద్ర నది తీరాన గంగమ్మ గుడి సమీపంలో, అలాగే పాత రాజోలి కోటవీధి బావి దగ్గర వేపచెట్టు పక్కన టిప్పర్ల ద్వారా తెచ్చిన ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక వ్యాపారానికి కొంతమంది రాజకీయ నాయకులు, అవినీతిపరులైన అధికారులు అండగా ఉన్నారని తెలుస్తోంది. ఈ అవినీతి కారణంగా ప్రభుత్వం కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతోంది. ప్రజల నిధులు కొంతమందికే లాభం చేకూరేలా ఇసుక మాఫియా గుంపులు చెలరేగుతున్నాయి. ప్రతిరోజు రాత్రి ఈ టిప్పర్లు రోడ్లపై తిరుగుతుంటే, సాధారణ ప్రజలు నిశ్శబ్దంగా చూస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజా నమ్మకం దెబ్బతింటోంది. మనం మౌనంగా ఉంటే నదులు ఎండిపోతాయి, భవిష్యత్ తరాలకు ఇసుకే ఉండదు. ప్రజలు చైతన్యంగా ముందుకు రావాలి. ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేద్దాం!

## అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి ? 2,51,116/- విరాళం ప్రకటించిన పండ్ల బండి చందు




**కొత్తకోట సూర్య:** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకకోట పట్టణ వాస్తవ్యులు కీ.శే మణెమ్మ , కీ.శే రాములు ( కట్ మిర్చి రాములు) జ్ఞాపకార్థం శ్రీమతి %e% శ్రీ కంద్రమోని పల్లవి కంద్రమోని చందు ( పండ్ల చందు) దంపతులు మరియు వారి కూతుళ్లు సాయి శ్రేష్ఠ , సాయి శ్రద్ధ కుటుంబ సభ్యులు 2,51,116/- ( రెండు లక్షల యాభై ఒక్కవేయ్యి నూట పదహారు రూపాయలు )లి విరాళాన్ని ప్రకటించి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు , పొగాకు అనీల్ కుమార్ , సత్యం సాగర్ , గోవిందు , మార్క నరేష్ , వినయ్ కుమార్ , భీమ కిషోర్ కి అందజేశారు. ఈ సందర్భగా అయ్యప్ప సేవాసమితి తరపున ప్రధాన అర్చకులు జంగం నటరాజ్ వారి కుటుంభ సభ్యులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించి ధన్యవాదములు తెలిపారు.

## కీర్తిశేషులు కొత్తమాలే లక్ష్మీ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ, ఆలయం కమిటీ మాజీ ఛైర్మన్ వెంకటరామిరెడ్డి తండ్రి కీర్తిశేషులు కొత్తమలే లక్ష్మీ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. కీర్తిశేషులు కొత్తమలే లక్ష్మీ రెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భీయ్ రెడ్డి, కర్రెప్ప, బషీర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం చెన్నాయ్య పల్లి తండా గ్రామ పంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దూరు వెంకటయ్య, ముదిరేష్ నగేష్, మాల పెద్ద అంజిలయ్య, మాల చిన్న అంజిలయ్య,మాల సురేష్,మాల రమేష్, కర్నే వెంకటయ్య,కర్నే రమేష్,మాల కృష్ణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు, పరిగి అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి ఆకర్షితులై ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, మోహన్ నాయక్, వెంకన్న గౌడ్, దుర్గా నాయక్,రమేష్ నాయక్, బచ్చయ్య,వెంకట్ రాములు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల తాత్కాలికంగా ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

## నెమళ్ళు ను కాపాడిన వ్యక్తిని సన్మానించిన ఎస్సై



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని ఎదుట్ల గ్రామ శివారులోని నడిపిగుట్ట దగ్గర అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న నెమళ్ళు ను కాపాడిన గొల్ల లోడుగు శివ ను ఎస్సై నరేష్ కుమార్ సన్మానించారు గత కొద్ది రోజులుగా నెమళ్ళు అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్నటువంటి వాటిని జాగ్రత్తగా కాపాడి అధికారులకు సమాచారం అందించినందుకు గాను గొల్ల లోడుగు శివును సన్మానించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సహదేవుడు ఏదుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి మహేష్ నాగశేషి శివ కురుమూర్తి తదితరులు ఉన్నారు నెమళ్ళు ను రక్షించినందుకు ఎస్ఐ ని సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

## మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆదర్శనీయం - ప్రముఖ ధార్మికవేత్త హజ్రత్ సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రీ



**పాలమూరు సూర్య న్యూస్:** మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచానికి ఆదర్శనీయమైనవి అని ప్రముఖ ధార్మికవేత్త హజ్రత్ సయ్యద్ అలీ ముస్తఫా అన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలోని మహమ్మద్ అలీమ్ ఖాద్రి ఇంటిదగ్గర శుక్రవారం రాత్రి నెలవారి మహెఫిలే మిలాద్ ముస్తఫా, హల్ ఖా ఏజ్కర్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గార్వి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని, హజరత్ గౌసే అజం ఇస్లాం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఎంతోమందికి మార్గదర్శక నిలిచారని కొనియాడారు. అంజుమ్మనే భజ్మే ఖాద్రియా కాద్రియా జిల్లా అధ్యక్షులు జహంగీర్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాబా షర్ఫుద్దీన్, మహమ్మద్ అహ్మద్, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖాసిం ఖురేషి, మహమ్మద్ జహంగీర్, నయీమ్,సయ్యద్ అబ్దుల్ కుద్దూస్, అంజుమనే భజ్మే కాద్రీయ కాజ్మీయ, భూత్పూర్ కమిటీ సభ్యులు ఇబ్రహీం, షబ్బీర్ ,అక్తర్ ఖాద్రి,అసత్ ఖాద్రి,అలింకాద్రి,పాష కాద్రి, రహీం ఖాద్రి, తాహిర్ ఖాద్రి, ఖాదర్ ఖాద్రి, జమీర్ ఖాద్రి, యూసఫ్ ఖాద్రి, మహమ్మద్ ఖాన్ ఖాదిరి, సుల్తాన్ భాషా ఖాద్రీ, చాంద్ పాషా ఖాద్రి, మహమ్మద్ అంజద్ ఖాద్రి, సిరాజ్ ఖాద్రి పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ పట్టివేత

**మాగనూర్ సూర్య న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులు పట్టుకోని పోలీస్ స్టేషన్ కు తరలించారు. శుక్రవారం మండలంలోని వడ్వాట్ గేట్ నుంచి మాగనూరు వైపు హెడ్ కానిస్టేబుల్ అర్జున్, శివకుమార్ పెట్రోలింగ్,బ్లూకోల్ట్ నిర్వహిస్తు సుమారు రాత్రి 10 గంటల సమయంలో ఓబ్లపూర్ గేట్ సమీపంలో అనుమానాస్పద టిప్పర్ ను ఆపి తనిఖీ చేయగా ఇసుక ఉండగా డ్రైవర్ ను అనుమతులు అడగగా ఎలాంటి పత్రాలు లేకపోవడం టిప్పర్ ను స్వాధీనం చేసుకున్ని పోలీస్ స్టేషన్ తరలించి విచారించిన్నట్లు తెలిపారు. వర్కుర్ వాగు నుంచి మహబూబ్నగర్ కు అక్రమంగా ఇసుక తరలిస్తుండటంతో టిప్పర్ డ్రైవర్ నాగేంద్ర, యాజమాని రంజీత్ గౌడ్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో శనేశ్వర స్వామికి తిలతైలా అభిషేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వవసు సంవత్సరం ఆశ్వీజ మాసం కృష్ణ పక్షం పంచమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులచే తిలతైలా అభిషేకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు.భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి, నవమి, త్రయోదశి, చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామిని పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు.ఇక్కడ గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు,గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచే నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

### గుండెపోటుతో మరణించిన ఆర్గనైజర్ వీరేష్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి ఉద్యోగస్తులు





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం భూంపురం గ్రామానికి చెందిన సీడ్ ఆర్గనైజర్ పల్లె ప్రభాకర్ రెడ్డి దగ్గర ఆర్గనైజర్ ఎంప్లాయ్ గా పని చేస్తున్న వీరేశ్ గౌడ్ శుక్రవారం గుండె నొప్పితో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి సీడ్ ఆర్గనైజర్ ఎంప్లాయ్ లు అందరు కలిసి శనివారం భూంపురం గ్రామానికి చేరుకొని వీరేష్ గౌడ్ మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వీరేష్ గౌడ్ కుటుంబ సభ్యులకు 35,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సేవ చేసిన వారికి ఎప్పుడూ మంచే జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో

## సూర్య వార్తకు స్పందన



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మంతవారి పాత ఇల్లు కూలిపోయి రోడ్డుకు గడ్డంగా శిథిలాలు పడడంతో గ్రామస్తులకు రాకపోకలకై ఇబ్బందులు కలుగుతున్నాయని,శుక్రవారం సూర్య తెలుగు దినపత్రికలో ప్రచురితమైన"భారీ వర్షానికి రోడ్డుకు అడ్డంగా కూలిన ఇల్లు"అనే కథనానికి అధికారులు తక్షణమే స్పందించి శనివారం అంతర్గత రోడ్డుపైన ఉన్న ఇంటి శిథిలాలను తొలగించడం జరిగింది.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన వడ్డే దాసర్ల శంకరయ్య(35) నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వివరాలు ఎలా ఉన్నాయి సెప్టెంబర్ 29న రేవల్లి మండలం కేశంపేట గ్రామ సమీపంలో మేస్త్రి పని చేసి తిరిగి సొంత గ్రామం బుద్ధారం గ్రామానికి వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడడంతో వనపర్తి ఆసుపత్రి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందినట్లుతెలిపారు మృతుడికి భార్య పద్మ నలుగురు ఆడపిల్లలు ఉన్నట్లు తెలిపారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : డిఎస్పీ ఎన్ లింగయ్య



నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని నారాయణపేట డిఎస్పీ ఎన్ లింగయ్య ఆదేశించారు. నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఎస్పీ ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ పై ముందస్తు భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాముడు, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు







**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం రోజు వనపర్తి నగరంలో పథ సంచలన్ రూట్ మార్చ్ నిర్వహించడం జరిగింది.స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో మొదలైన రూట్ మార్చ్ రెండు బృందాలుగా విడిపోయి ఒకటి గాంధీచౌక్ మరొకటి పీర్లగుట్ట మీదుగా వనపర్తి పురవీధుల గుండా ఒక్కొక్క బృందం మూడున్నర కిలోమీటర్లు రూట్ మార్చ్ అంగరంగ వైభవంగా స్వయంసేవకుల కవాతు నిర్వహించగా నగరంలోని రహదారుల గుండా రూట్ మార్చ్ వెళుతున్నప్పుడు ప్రజలు చాలా పెద్ద ఎత్తున పువ్వులు వెదజల్లి వారి అభిమానాన్ని చాటడం జరిగింది.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేశంలోని పట్టణాలు గ్రామాల్లో పెద్ద ఎత్తున శతాబ్ది కార్యక్రమాలు నిర్వహించి శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పంచ పరివర్తన ఆచరించాలని సూచించడం జరిగింది రూట్ మార్చ్‌లో ఎల్ల భాస్కర్ కురుమూర్తి తిరుపాజి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లేస్ మెంట్ డ్రైవ్ నిరుద్యోగుయువకు వరం. - ప్రో వి.బాలకిష్టా రెడ్డి




**మహబూబ్ నగర్ పియు సూర్య న్యూస్ :** శనివారం పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ కి ముఖ్య అతిథిగా చైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ వి బాలకిష్టా రెడ్డి , వైస్ ఛాన్సర్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి ఎన్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు ,డైరెక్టర్ బల్క్ డ్రగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రోజా రాణి హాజరై ప్రసంగించారు. ప్రొఫెసర్ వి.బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ ,తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ అయ్యర్ ఎడ్యుకేషన్ బల్క్ డ్రగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తో మెమొరండమ్ ఆఫ్ అసోసియేషన్ కుదుర్చుకొని పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించడానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి పెద్ద కంపెనీలు ఎంఎస్ఎన్ గ్రూప్, రెడ్డాక్స్ లేబరేటరీస్ లిమిటెడ్, స్మార్ట్ అకాడమీ, (టెక్ మహీంద్రా) గ్లోబల్ ఫార్మా లిమిటెడ్, శ్రీకృష్ణ ఫార్మ లిమిటెడ్, ఫ్లెమింగ్ లాబరేటరీ లిమిటెడ్, కోవలేంట్ లేబరేటరీస్ లిమిటెడ్, సాలిసిలేట్స్ మరియు కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఈరోజు పాలమురు విశ్వవిద్యాలయానికి వచ్చి ఇక్కడున్నటువంటి విద్యార్థులను వారి యొక్క నైపుణ్యాల ఆధారంగా ఎంపిక చేసుకొని ఉద్యోగాలు కల్పించబడతాయన్నారు .ప్రస్తుతము ప్రపంచంలో కెల్లా భారత దేశము మరియు తెలంగాణ ఫార్మా కంపెనీలలో నెంబర్ వన్ గా ఉంటూ ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాయి అన్నారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,బల్క్ డ్రగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ రోజా రాణి పాలమూరు విశ్వవిద్యాలయంలో ఎన్ని కంపెనీలను విద్యార్థులను సెలెక్ట్ చేసుకోవడానికి పాలమూరు విశ్వవిద్యాలయం కి రావడం చాలా సంతోషం అన్నారు .ఇలాంటి అవకాశం కల్పించిన ప్రొఫెసర్ బి బాలకిష్టా రెడ్డికి అభినందనలు తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలో చాలామంది నైపుణ్యం కలిగినటువంటి నిరుద్యోగులు ఉన్నారు .ఇలాంటి మంచి అవకాశాన్ని ఉపయోగించుకొని వారి యొక్క కెరీర్ని మొదలు పెట్టుకోవడానికి ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ మంచి అవకాశం అన్నారు .రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు మాట్లాడుతూ ,బల్క్ డ్రగ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మహిళలకు కూడా ఇలాంటి అవకాశం కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి ద్వారా ప్లేస్మెంట్ డ్రైవర్ నిర్వహించడం మొదటిసారి అని ఈ అవకాశం పాలమూరు యూనివర్సిటీకి కల్పించినందుకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నటువంటి ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.డాక్టర్ రోజా రాణి మాట్లాడుతూ ,ప్లేస్మెంట్ డ్రైవ్ కి వచ్చేటువంటి కంపెనీలు 6 కంపెనీలు డైరెక్ట్ గా ఉద్యోగాలు కల్పిస్తున్నాయి .2 కంపెనీలు మూడు నెలలు స్థాయిఫండ్ ఇస్తూ ట్రైనింగ్ పీరియడ్ గా విద్యార్థులను సెలెక్ట్ చేసుకుని వారు మంచి ప్రతిభ కనబరిస్తే వారి ప్రతిభ ఆధారంగా వారిని ప్లేస్మెంట్ ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఫార్మసీ కాలేజ్ డాక్టర్ సిహెచ్ రవికాంత్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ న్యాయ కళాశాల డాక్టర్ వి భూమయ్య, ఫార్మసీ కాలేజ్ హెచ్ ఓ డి డాక్టర్. వి. ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ సిలాస్ , డాక్టర్ ఎం మధు, డాక్టర్ గురుస్వామి,, డాక్టర్ చిన్న దేవి, డాక్టర్ స్వాతి, డాక్టర్ సుస్మిత. డాక్టర్ బృందాదేవి మరియు అభ్యర్థులు148 పాల్గొన్నారు.

# జంగమోనిపల్లిలో గ్రామస్తుల సమావేశం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని జంగమోనిపల్లి గ్రామంలో శనివారం తాసిల్దార్ జాకీర్ అలీ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా నాగర్కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల దుర్గామాత ఆలయం వద్ద జరిగిన ఘటనకు సంబంధించి, గ్రామస్తులు స్నేహపూరిత వాతావరణం లో ప్రతి ఒక్కరూ సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని అవగాహన చేశారు, కుల వివక్ష, వ్యక్తిగత దూషణలు, భయం గొలుపే సంఘటనలకు పాల్పడితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి నేరుగా జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు, పలు అంశాలపై అధికారులు గ్రామస్తులను అవగాహన చేస్తూ ప్రతి పౌరుడికి సమాన హక్కులు కలిగి ఉంటాయని వివరించారు, ఎస్సై నరేష్, అరేయ్ శ్రీనివాస్, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోగుట్టుకున్న చరవాణి లను బాధితులకు అందజేసిన - ఎస్సై.నందీకర్

### కృతజ్ఞతలు తెలియజేసిన సెల్ ఫోన్ బాధితులు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన నందకిశోర్ మద్దెల బండ, కృష్ణయ్య సద్దలోనిపల్లి, సురేంద్ర పెద్దొడ్డి గ్రామాలకు సంబంధించిన వారి సెల్ ఫోన్ లు కొన్ని నెలల క్రితం పోగొట్టుక పోవడంతో వారు అప్పట్లో మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. దీనిపై మల్దకల్ ఎస్సై. నందీకర్ కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రెస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి బాధితులకు శనివారం స్థానిక స్టేషన్లో ఎస్సై చేతుల మీదుగా అందజేశారు.ఇందుకు బాధితులు ఎస్సై. నందీకర్ , కానిస్టేబుల్ విజయరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెంకటేశ్వర తండాలో చోటుచేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వెంకటేశ్వర తండాకు చెందిన విస్లావత్ పాండు(45)అనే వ్యక్తి గత 8నెలల క్రితం భార్యా పిల్లలతో షాద్ నగర్ పట్టణానికి బ్రతుకుతెరువుకై వెళ్లి అక్కడ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేవారు.సంసారం గడవడానికి కూలి డబ్బులు సరిపడనందున పాండు తనకు తెలిసిన వారి దగ్గర కొంత డబ్బు అప్పుగా తీసుకున్నాడు.అయినా ఆర్థిక ఇబ్బందులు తినకపోవడంతో పాండు మానసికంగా బాధపడుతుండేవాడని.కాగా ఈ నెల 10వ,తేదీన సొంత గ్రామంలో పని ఉందని షాద్ నగర్ నుండి వెంకటేశ్వరతండాకు వచ్చిన పాండు.శనివారం గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## మతిస్థిమితం లేని మహిళ గడ్డి మందు తాగి మృతి

**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మతిస్థిమితం లేని మహిళ గడ్డి మందు తాగి ప్రాణాలు కోల్పోయింది. వివరాల్లోకి వెళితే ౸ ఎడవెల్లి గ్రామానికి చెందిన పసుల రాజు ( తండ్రి శంకరప్ప) వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. రాజు తమ్ముడు నాలుగేళ్ల క్రితం మరణించగా, పెద్ద అక్క అంజమ్మ మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఆమెను రాజే పోషించేవాడు. తల్లిదండ్రులు లేని కారణంగా అంజమ్మ సంరక్షణ బాధ్యత రాజుపైనే ఉంది. దసరా పండుగ సందర్భంగా రాజు భార్య హైదరాబాద్ వెళ్లింది. అక్టోబర్ 10, 2025 ఉదయం రాజు పొలానికి వెళ్ళగా, అంజమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంది. సాయంత్రం ఆరుగంటల సమయంలో రాజు ఇంటికి తిరిగి రాగానే, అంజమ్మ నోటి నుండి నురగ కక్కుతూ కనిపించింది. విచారించిన రాజుకు ఆమె ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాను అని తెలిపింది. తక్షణమే రాజు అంజమ్మను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచన మేరకు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది. ఈ ఘటనపై రాజు ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ విషయాన్ని ఎస్సై వి. రమేష్ తెలిపారు.

## ఆలయాన్ని పరిశీలించిన సీఐ




**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఆలేరు గ్రామంలో శనివారం శివాలయాన్ని నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి , తెలకపల్లి ఎస్ఐ నరేష్, సిబ్బంది పరిశీలించారు, రెండు రోజుల కింద గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో ప్రవేశించి శివలింగాన్ని పక్కకు జరిపి వెళ్లిపోయారు, ఈ సంఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు రవీందర్రావు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దుండగులను గుర్తించేందుకు విచారణ చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## ప్రణాళిక బద్ధంగా డిసిసి అధ్యక్షుని ఎన్నిక : పరిశీలకుడు ఎమ్మెల్సీ నారాయణ స్వామి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నట్లు పార్టీ పరిశీలకుడు ఎమ్మెల్సీ నారాయణ స్వామి అన్నారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ నారాయణ స్వామి శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండల మరియు సీనియర్ నాయకులతో డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, “సంఘటన్ సృజన్ అభియాన్” కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని దాని ఆధారంగా కొత్త డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో ప్రత్యక్షంగా సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకొని ఈనెల 22న ఏఐసీసీకి నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో మూడు రోజులపాటు తాను ఉండి కార్యకర్తల అభిప్రాయాలను స్వయంగా సేకరిస్తానని తెలిపారు. ఈ డిసీసీ ఎన్నికల్లో అరుగురిని అభ్యర్థులు పోటీ చేయుటకు అవకాశం కల్పిస్తామని, గ్రామీణ ప్రాంతాల వరకు వెళ్లి ప్రతి వర్గం కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తామని చెప్పారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు తాను ఏఐసీసీ ఇంచార్జిగా నియమించబడ్డానని వివరించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను లోతుగా తెలుసుకొని పార్టీ బలపరిచే దిశగా నిర్ణయాత్మక చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని, ఎవరి అభిప్రాయం కూడా విస్మరించబడదని ఆయన హామీ ఇచ్చారు. రేపటి నుండి అధ్యక్ష పదవికి ఆశావహుల పేర్లు స్వీకరణ ప్రారంభమవుతుందని తెలిపారు.సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారు మాట్లాడుతూ పార్టీ పునర్నిర్మాణ దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు అని నారాయణ స్వామి గారు పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తప్పకుండా పదవులు ఒక్క కాంగ్రెస్ పార్టీ ద్వారా నే సాధ్యమన్నారు.రాష్ట్ర మత్స్య సహకార శాఖ అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో నిజాయితీగా పని చేసే వారికి పదవులు అవే వస్తాయన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం కష్టపడ్డా అతి సామాన్య కుటుంబానికి చెందిన నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తింపు నిచ్చి అతి చిన్న వయస్సులో రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి కట్టబెట్టరన్నారు.అందరం కూడా కలిసి కట్టుగా ప్రతి గడప గడప కు కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, , మండల అధ్యక్షులు నరహరి, వీరన్న,ఆనంద్ గౌడ్, గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ లు బండి. వేణుగోపాల్, సుధాకర్, సరఫ్ నాగరాజు, విద్యా సాగర్, రవీందర్,సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్,నాగేశ్వర్ రెడ్డి, గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్, కోట్ల మధుసూదన్ రెడ్డి, ప్రసన్న రెడ్డి, మహిమూద్ ఖురేషి, లిఖి రఘు,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీరామ్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్.







**రాజోలి సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రం నందు స్వర్గీయ శ్రీరామ్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అమీలియా హాస్పిటల్ (కర్నూల్ ) వారూ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లడుతూ శ్రీరామ్ రెడ్డి ప్రజల మేలు కోరే ఒక ప్రజా నాయకుడు, ఆయన ఈరోజు మా మధ్యన లేకపోవడం చాలా బాధాకరం. ఆయన వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. భౌతికంగా ఆయన మా మధ్యలో లేకపోయినా వారి ఆశయాలు నిర్వహించడంలో వారి కుటుంబ సభ్యులు మాకు ప్రతిక్షణం తోడుగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, ఇండియన్ రెడ్ క్రాస్ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్ సంగాల అయ్యప్ప రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి. రమేష్ జిల్లా సభ్యుడు వరదా రవికుమార్ రాజోలి మండల సెక్రటరీ కె .తిరుమలేష్ శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులు అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టర్ స్పందించిన పట్టించుకోని అధికారులు

**- శాంతినగర్ నుండి కోయిల్ దిన్నే రోడ్డు బాగు చెయ్యని అధికారులు**

**- ఎన్నోసార్లు పత్రికల్లో వార్తలు వచ్చిన స్పందించిన అధికారులు**



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్ పరిధిలోని కోయిల్ దిన్నే టు శాంతినగర్ రోడ్డు బాగు చేయాలని అధికారులను పలుమార్లు వేడుకున్న పత్రికల్లో వార్తలు వచ్చిన, మీడియాలో ప్రచురించిన కలెక్టర్ వార్తల్లో వచ్చిన విషయన్నీ తెలుసుకుని అతి రోడ్డును బాగు చేయాలని అధికారులకు సూచించిన అధికారులు పట్టించుకోకపోగా రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరైనా ప్రజలు అనారోగ్యానికి గురైతే కోయిల్దిన్నె నుండి శాంతినగర్ కు వచ్చే లోపు పైప్రాణాలు పైనే పోతున్నాయని అంటున్నారు. గర్భవతి పురిటినొప్పులతో వస్తే దారిలోనే కాన్పు అయ్యే పరిస్థితి ఉందని అటువంటి రోడ్డుని బాగు చేయని అధికారులు ప్రజా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని ప్రజలు వాపోయారు. కోయిల్ దిన్నే వార్డు మెంబర్స్ కానీ మాజీ సర్పంచ్ కానీ ఇటు శాంతినగర్ మున్సిపల్ చైర్మన్ కానీ ఇలా ఏ అధికారులు పట్టించుకోవడం లేదు. మేము పలానా రాజకీయ పార్టీ ఫలానా నాయకులను అంటు కాలర్ ఎగరేసుకు తిరుగుతారు తప్ప పనిచేయకుండా ఉన్నారు అంటూ ప్రజలు వాపోతున్నారు. కనీసం ప్రస్తుతం ఎలక్షన్లు వస్తున్న తరుణంలో ఇప్పటికైనా నాయకులు కావాలనుకునేవారు ఈ రోడ్డును బాగు చేసి మా గ్రామానికి ఎవరైతే మార్గం చూపుతారో వారిని మేము ఎన్నుకుంటామని అలాంటి వారికి మేము ఓటు వేస్తామని ప్రజలు అన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలలో లా స్పెషల్ ఫేసు నిర్వహించాలి

**- పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి సంఘాల డిమాండ్**



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీలలో లా కోర్సులో మిగిలిన సీట్లను స్పెషల్ ఫేస్ ద్వారా భర్తీ చేయాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి కి శనివారం పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్షులు బత్తిని రాము, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాదిగలు మాట్లాడుతూ ,రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో అనేక లా సీట్లు మిగిలినప్పటికీ కేవలం ప్రైవేటు కళాశాలలో మాత్రమే స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నరని దానితోపాటు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలో మిగిలిన సీట్ల కూడా స్పెషల్ ఫేస్ నిర్వహించాలని దీని ద్వారా అనేకమంది పేద విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో న్యాయవిద్య చదువుకునే అవకాశం ఉంటుందని, తక్షణమే అన్ని విశ్వవిద్యాలయాల్లో సీట్ల భర్తీ కోసం మార్గదర్శకాలు జారీ చేయాలని అన్నారు. చైర్మన్ ఈ విషయం పట్ల సానుకూలంగా స్పందించి స్పెషల్ ఫేసు నిర్వహణ కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ నాయకులు పియు నాయకులు శ్రీను మాదిగ, గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు సక్కు నాయక్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీసత్యసాయిసేవ సమితిఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు, ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు, అదేవిధంగా నియోజవ ర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆ సంస్థ చైర్మన్ రత్నాకర్ ను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ రత్నాకర్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రమ కాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యసాయి సేవాసమితి ట్రస్టు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత: ధన్వాడ ఎస్సై- 2 సురేష్



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే ఎమ్నోన్ పల్లి గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్ ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా నర్వ మండలంలో పలు గ్రామాల్లో పిడిఎస్ రైస్ సేకరించి కర్ణాటక తీసుకెళుతున్న బొలెరో డ్రైవర్ నరేందర్ తండ్రి శాంతన్న, తిరుమలాయపల్లి గ్రామం, మదనాపురం. ఓనర్ బాలరాజు తండ్రి నాగప్ప, శ్రీరామ్ నగర్ కాలనీ, మక్తల్ 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని డిటీ పంచనామా అనంతరం డ్రైవర్, ఓనర్ల లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ధన్వాడ ఎస్సై - 2 సురేష్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన రవాణా చేసిన ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ సురేష్ హెచ్చరించారు.

# ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

### - దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్





**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు ఓట్చోరీకి వ్యతిరేకంగా నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ఓట్ చోరీ అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఓటు చోరీ కి పాల్పడి దేశంలో బిజెపి గద్దెనెక్కిందని, మోడీ పాలనలో ప్రజా స్వామ్యం ప్రమాదంలో ఉందని, బిజెపి ప్రభుత్వం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తుందని అన్నారు. ఇప్పటికే లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోరీకి సంబంధించి ఆధారాలు బయటపెట్టిన, ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోకుండా బిజెపి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తుందన్నారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా, భారత రాజ్యాంగం కల్పించిన హక్కు (ఓటు హక్కు ను) కాపాడుకునే ప్రయత్నం కు అందరూ సంతకం చేసి ఓట్ చోరీ వ్యతిరేక కార్యక్రమంలో భాగ్యస్వాములు కావాలని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామం నుండి ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో 100 మందికి తగ్గకుండా సంతకాల సేకరణ చేపట్టాలని పిలుపునిచ్చి, సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ప్రభుత్వాలను నిర్ణయిస్తారని, ఎంతో ప్రాధాన్యత కలిగిన ఓటు హక్కును, ఓటు చోరీ చేయడం ద్వారా బిజెపి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిందన్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చెప్పు చేతల్లో పనిచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాల రాసిందని, 2024 లోక్ సభ ఎన్నికల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని అన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ లోక్సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో ఒక లక్ష 250 ఓట్లు దొంగ ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలను బయటపెట్టిన, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుండా, ఓట్ చోరిని బయటపెట్టిన రాహుల్ గాంధీ ని క్షమాపణ చెప్పాలని, అఫిడవిట్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ - బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని, బిజెపి - బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ సూటిగా నిలదీశారు. తదనంతరం కూరగాయల మార్కెట్, సంత బజార్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, టౌన్ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి పి జె బాబు, బోయెజ్, మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రెసిడెంట్లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు రెవెన్యూ కలెక్టర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అదనపు రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం కనకదుర్గ నవాబుపేట, సురేష్ బోయపల్లి,భాను భూత్పూర్, లక్ష్మినరసింహ అడ్డకల్, శ్రీరామ గండీడ్, లక్ష్మి బాలాజీ మహమ్మాదాబాద్ రైస్ మిల్లులను తనిఖీ చేయడం జరిగింది. ఖరీఫ్ 2024-25 మరియు సీఎంఆర్ పెండింగ్ రైస్ మిల్లులు 24 గంటలు నడిపించి అనుకున్న సమయానికి డెలివరీ చేయాలని రైస్ మిల్స్ యాజమాన్యాని ఆదేశించారు. అలాగే ఖరీఫ్ 2024-25 కు సంబందించి మన జిల్లా 92% డెలివరీ చేయడం జరిగింది మిగిలిన 8% పూర్తి చేయాలని రైస్ మిలర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే జిల్లాలో గల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ లను పెండింగ్ ఎక్కువ గల రైస్ మిల్లులను ప్రతి రోజు సందర్శించి డెలివరీ అయేవిధముగా చూడాలని ఆదేశించారు.

## విద్యార్థులకు నీళ్ల చారు పోస్తే ఎలా?

### - వసతిగృహాన్ని, ఇందిరమ్మ ఇళ్లను, చెరువును, చౌకధర దుకాణంను పరిశీలించిన కలెక్టర్

**నవాబుపేట్ సూర్య న్యూస్:** హాస్టల్ విద్యార్థులకు నీళ్ల చారు పోస్తే ఎలా?అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ పాఠశాల బీసీ వసతిగృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ వంట గదిని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం లేదని,కూరగాయలు లేని,నీళ్ల చారు భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నారని, హాస్టల్ వార్డెన్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని,విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.యన్మన్ గండ్లలో కోస్గి భవాని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అని అధికారులను ఆదేశించారు.గ్రామంలోని చెరువును పరిశీలించి,మండలంలోని అన్ని చెరువులు నిండుగా ప్రవహిస్తున్నాయని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.రుద్రారంలో గురువారం కురిసిన భారీ వర్షాలకు గ్రామంలోని కల్వర్టు,రోడ్డు దెబ్బతినడం వలన తగిన చర్యలు





చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రుద్రారం గ్రామంలోని చౌకధర దుకాణమును తనిఖీ చేశారు.చౌకధరదుకాణం పరిశుభ్రంగా లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేస్తూ,పరిశుభ్రంగా ఉంచాలని డీలర్ ను ఆమె ఆదేశించారు.కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ రామాంజనేయులు తదితరులు ఉన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్గల్, ఖిల్లఘణపురం,

నాగర్కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా :

ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757